
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం 27 నవంబర్ 2024



## పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయవద్దు



# ధాన్యం కొనలే..

- పేరుకే ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- కొర్రీలు, నిబంధనలతో అటువైపు వెళ్లని రైతులు
- దళారులకు విక్రయించి మోసపోతున్న అన్నదాతలు
- పట్టించుకోని మార్కెటింగ్ శాఖ అధికారులు



ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉత్సవ విగ్రహాలుగా మారాయి. దాదాపు 20 రోజులు గడిచినా బస్తా ధాన్యం కొనుగోలు చేయకపోవడం.. నిబంధనలు, తేమ శాతం అంటూ కొర్రీలు పెడుతుండడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ ఆర్థిక అవసరాల కోసం దళారులకు ధాన్యం విక్రయించి తీవ్రంగా నష్టపోతున్నా పట్టించుకునే అధికారులు కరువయ్యారు. మండలంలోని మద్దుకూరు, దామరచర్ల, తిప్పనపల్లి, పోకలగూడెం, తుంగారం, రావికంపాడు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈ నెల 5వ తేదీన అధికారులు ప్రారంభించారు. గుంపెన, గానుగపాడు సహకార సంఘాల ఆధ్వర్యంలో ఆరు కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. అట్టహాసంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినా.. కొనుగోళ్లు చేపట్టడం లేదనే - మిగతా3లో

## అభివృద్ధి, సంక్షేమాలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

అభివృద్ధి,సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గౌరిగూడెం లో రు..20 లక్షల రూపాయలతో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు.



## చలో చలో హైదరాబాద్ మాలల సింహగర్జన

డిసెంబర్ 1న హైదరాబాదులో జరుగు మాలల సింహగర్జన సభను జయప్రదం చేయాలని మధిర నియోజకవర్గం ఇంచార్జ్ నల్లపూ శేఖర్ పిలుపునిచ్చారు. మాలలు అన్ని వర్గాలను కలుపుకొని ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణకు చారిత్రాత్మక ఉద్యమాలు నిర్వహించారని మాదిగల యొక్క అభివృద్ధిని మాలలు అడ్డుకున్నారని ఆ వాస్తవ ప్రచారం సరైనది కాదని



# ధాన్యం కొనలే..

-మొదటిపేజీ తరువాయి

విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు చేపడుతామని అధికారులు చెబుతున్నా.. కేంద్రాల్లో పెట్టే నిబంధనలతో రైతులు అటువైపు కూడా వెళ్లడం లేదు. దీనికి ప్రధాన కారణం.. తేమ శాతం 17 శాతం ఉండాలని, తూర్పార పట్టడం, ఆరబెట్టడం, గింజ నాణ్యత ప్రకారం ఉండటం, రైతులు పట్టదారు పాస్ పుస్తకం కలిగి ఉండటం వంటి నిబంధనలు పెడుతుండడంతో చేసేది లేక రైతులు దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ధాన్యాన్ని కొర్రీలు పెట్టకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లో కొనేలా చూడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

**కనీస సౌకర్యాలు కరువు**

దామరచర్ల గ్రామంలో కనీస సౌకర్యాలు లేకుండా, బోర్డు, టెంటు లేకుండా అధ్వానంగా ఉన్న భూమిలో కొనుగోలు కేంద్రాన్ని అధికారులు ప్రారంభించారు. ధాన్యాన్ని కుప్పలుగా పోసేందుకు, కాంటాలు వేసేందుకు కూడా అక్కడి భూమి చదునుగా లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కనీసం ఫ్లెక్సీ కూడా ఏర్పాటు చేయలేదు. ఇక మద్దుకూరు గ్రామంలో క్రీడా ప్రాంగణాన్ని కొనుగోలు కేంద్రంగా మార్చారు. దీనిపై క్రీడాకారులు, యువకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు ఉపయోగంగా, సౌకర్యవంతంగా ఉండే ప్రదేశంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

**తేమ శాతం రాక కాంటాలు జరగట్లేదు..**

తేమ శాతం ఎక్కువగా ఉండటం వల్ల కాంటాలు ఆలస్యమవుతున్నాయి. త్వరలోనే ధాన్యం కాంటాలు ప్రారంభిస్తాం. ఎప్పటికప్పుడు రైతుల వద్దకు వెళ్తున్నాం. పలుచగా ధాన్యాన్ని రైతులు ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచిస్తున్నాం. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలి.

## యువత చెడు వ్యసనాలనుంచి దూరంగా వుండాలి

**హైదరాబాద్ :** యువత గంజాయి, డ్రగ్సొంటి మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు బానిసకావద్దని మల్కాజిగిరి ఎసిపి చక్రపాణి అన్నారు. నాచారం లో జాన్సన్ గ్రామర్ స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు నాచారం పోలీసులు, సైబర్ క్రైమ్, నార్కోటిక్ సంయుక్తంగా సైబర్ నేరాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో చెడు వ్యసనాలకు భానిసకాకుండా ఏకాగ్రతతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అపరిచిత వ్యక్తులు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. షీ టీమ్స్ ప్రాముఖ్యత, నిర్వహించే విధులు, ఫోక్సో చట్టాలు, సోషల్ మీడియా, సైబర్ సెక్యూరిటీ, డయల్ 100 ప్రాముఖ్యతపై వివరించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు.

# రాజ్యాంగం ఆధారంగానే భారతదేశం ఫరిఢవిల్లుతుంది

### యావత్ ప్రపంచంలోనే అజేయ శక్తిగా ఆవిర్భవించనున్న భారత్

### దేశంలో నిక్షిప్తంగా దాగివున్న శ్రమశక్తిని బయటకు తీయాలి

### నైపుణ్య కేంద్రాలను ప్రారంభించాలని విద్యాసాగర్ రావు పిలుపు

### బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్ :** భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు కేంద్ర మాజీ మంత్రి, మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్. విద్యాసాగర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకల్లో బిజెపి మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు , బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు , బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ , బిజెపి రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ ఎస్.ప్రకాష్ రెడ్డి , మూగ జయశ్రీ , పార్టీ సీనియర్ నాయకులు చింతా సాంబమూర్తి , ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిహెచ్. విద్యాసాగర్ రావు గారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా, ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న రోజును గుర్తు చేసుకుంటూ ఈ మధ్యే దేశ వ్యాప్తంగా అమృతోత్సవాలు నిర్వహించుకున్నా,రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నన్నదన్నారు.రాజ్యాంగం ఆధారంగానే భారతదేశం ఫరిఢవిల్లుతున్నదని ప్రపంచ దేశాలు శ్లాఘిస్తున్నాయని,దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేకూర్చడం కోసం రాజ్యాంగాన్ని ఉపయోగించుకుంటున్నారు, గౌరవిస్తున్నారన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం మనదని,గతంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగంలో సవరణలు చేసుకున్నామని తెలిపారు. నరేంద్ర




మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత మహారాష్ట్రలో స్కిల్ డెవలప్ మెంట్ కు సంబంధించి ఉత్సాహవంతంగా కార్యక్రమం నిర్వహించారు.భారతదేశంలో అత్యధిక జనాభాతో పాటు అత్యధిక యువశక్తి ఉన్న దేశమిది. భారతదేశంలో నిక్షిప్తంగా దాగివున్న శ్రమశక్తిని బయటకు తీసేందుకు నైపుణ్య కేంద్రాలను ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ఆ దిశలోనే మనం ముందుకెళ్తున్నాం.యావత్ ప్రపంచంలోనే భారత్ అజేయ శక్తిగా ఆవిర్భవించనుంది.రాజ్యాంగబద్దంగా మన దేశంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నాం. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించుకోవడం కోసం, మౌలిక జీవన విలువలను ముందుకు తీసుకెళ్లేందుకు రాజ్యాంగం మార్గం చూపుతుంది.అశోక చక్రంలో, సత్యమేవ జయతే నినాదంలో, త్రివర్ణ పతాకంలోని విలువలను అమలు చేసేలా, భావితరా లకు చాటిచెప్పేలా అందరూ కృషి చేయాలి.ప్రజాస్వామికంగా ఎన్నికైన నాయకులు ఈ విషయంలో శ్రద్ధ చూపించాలన్నారు.

# అభివృద్ధి,సంక్షేమాలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం...ఎంఎల్ఏ మట్టా

-నూతన పంచాయతీ భవనానికి శంకుస్థాపన.

- తుమ్మల,బట్టి,పొంగులేటి మంత్రులు అండదండలు ఉన్నాయి.. అభివృద్ధికి డోకా లేదు. ...ఎంఎల్ఏ మట్టా.

సత్తుపల్లి నవంబర్26 ప్రజా జ్యోతి.





అభివృద్ధి,సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గౌరిగూడెం లో రు..20 లక్షల రూపాయలతో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధికి కేరాఫ్ అని, ఇన్ని రోజులు గ్రామపంచాయతీ అద్దె భవనంలో నిర్వర్తిస్తున్నారని తెలుసుకొన్న ఎమ్మెల్యే రు..20 లక్షలు శాంక్షన్ చేపించి,శంకుస్థాపన చేశారు. గ్రామస్తులతో మాట్లాడుతూ ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నాయా? అంటే అంగన్వాడి భవనం కావాలని గ్రామస్తులు కోరగా, త్వరలో నిర్మిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రులు తుమ్మల,బట్టి,పొంగులేటి వారి అండదండలు నాకు మెండుగా ఉన్నాయని, నియోజకవర్గం అభివృద్ధికి డోకా లేదని అన్నారు. ప్రతి నిరుపేద అభివృద్ధి చెందటమే,సంక్షేమ పథకాలు నేరుగా వారికే అందేలా ఉండటానికి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మాజీ సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, వంగరి రాకేష్, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, రఫీ,కొప్పుల నరేందర్ రెడ్డి వినుకొండ కృష్ణ,నాగి రెడ్డి తదితరులు ఉన్నారు.

## గిరిజన ప్రతిభా పాఠశాల గురుకులంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రఘునాథపాలెం స్థానిక గిరిజన ప్రతిభా పాఠశాల గిరిజన గురుకులంలో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలస్వామి మాట్లాడుతూ రాజ్యాంగం ఆమోదించబడిన సంవత్సరం నుండి విద్యా ఉద్యోగ రాజకీయ వంటి రంగాలలో దేశ ప్రజలందరూ స్వేచ్ఛ సమానత్వాన్ని పొందుతూ సామాజికంగా అందరూ ఎదగగలరని తెలిపి అందుకు కృషి చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ త్యాగాన్ని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో విద్యార్థులందరూ ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దాసరి శ్రీనివాసరావు, బానోత్ ఈశ్వర్ రాజ్యాంగ రచనకు జరిగిన పరిణామాలు, దాని ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలి

-రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని కాపాడుకోవాలి



మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

1949 నవంబర్ 26 తేదీన మన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భం గా సుప్రీమ్ కోర్టు ఆదేశాలలో భాగంగా మధిర కోర్టు లో న్యాయవాదులు కోర్టు సిబ్బంది తో న్యాయమూర్తి శ్రీ టి. కార్తీక్ రెడ్డి ప్రమాణం చేయించారు ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని, అదేవిధంగా రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, బి. పుల్లారావు, వాసంశెట్టి కోటేశ్వరరావు ,సుంకు మోహనదాస్, తూములూరి కృష్ణారావు,చింతల గోపాల్, దేవరపల్లి సుబ్రహ్మణ్యం, కావూరి రమేష్, నంబూరి జనార్ధనరావు,చావలి రామరాజు,టి. వెంకటరావు, కోట జ్ఞానెస్ ,జే.రమేష్ , ఎం .సతీష్, పి.శ్రీనివాస్ ,మహిళా న్యాయవాదులు సునీత, సంధ్య తదితరులతో పాటు %గాజూజూ% జన్ను భద్రయ్య, కోర్టు సూపరింటెండెంట్ సత్యనారాయణ ,శరత్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ..

## పరామర్శించిన డాక్టరు వాసిరెడ్డి రామనాధం

ప్రజా జ్యోతి ఆర్సీ మధిర





ఇటీవల హైదరాబాద్ ప్రైవేటు హాస్పిటల్లో గుండెకు బైపాస్ ఆపరేషన్ చేయించు కొని మధిరలోని తన స్వగృహంలో విశ్రాంతి తీసు కుంటున్న మధిర రామా స్టూడియో అధినేత, టీడీపీ సీనియర్ నాయకులు, జర్నలిస్టు యడవల్లి శ్రీధర్ తండ్రి యడవల్లి నాగభూషణం ని మంగళవారం పరామర్శించి త్వరగా పూర్తిగా కోలుకోవాలని విషెష్ చెప్పిన ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, టీడీపీ సినాయర్ నాయకులు మైనీడు జాగన్ మోహనరావు, మధిర మున్సిపాలిటీ టీడీపీ బాధ్యులు మల్లాది హనుమంతరావు ,బి రాయప్ప తదితరులు మధిర మేజర్ పంచాయతీ వార్డు మాజీ మెంబర్ నాగభూషణం సతీమణి సుగుణ ని ఆందోళన చెందవద్దని ధైర్యంగా ఉండాలని వేళకు మందులు ఇవ్వడం మరవి పోవద్దని సూచించిన డాక్టర్ రామనాధం

## మధిర నియోజకవర్గ మాల మహానాడు కార్యవర్గం నియమామకం

ప్రజా జ్యోతి ఆర్సీ మధిర



మధిర నియోజకవర్గ మాల మహానాడు కన్వీనర్ గా నల్లపు శేఖర్ కో కన్వీనర్ గా జూపూడి వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మధిర పట్టణంలోని గండమాల ప్రసాద్ నివాసంలో జరిగిన మాల మహానాడు ముఖ్య నాయకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిసెంబర్ 1 హైదరాబాద్ జింఖాన గ్రౌండ్ లో జరిగే మాలల సింహ గర్జన సభను విజయవంతం కోసం ముఖ్య నాయకులు గ్రామ గ్రామాన పర్యటించాలన్నారు. సభ విజయవంతం కోసం గ్రామ గ్రామాన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం సింహం గర్జన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముత్తమాల మోక్షానందం, గొర్రుముచ్చు బాలస్వామి, మోచర్ల సురేష్, బల్లి విజయకుమార్, బొల్లెద్దు రాజేందర్, వేల్పుల శివ, నీలం రమేష్ బాబు, బుర్రి నాగరాజు, గుడిపూడి నాగరాజు, గుజ్జు బోసు, గుజ్జర్లపూడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చలో చలో హైదరాబాద్ మాలల సింహగర్జన

ప్రజా జ్యోతి ఆర్సీ మధిర



డిసెంబర్ 1న హైదరాబాదులో జరుగు మాలల సింహగర్జన సభను జయప్రదం చేయాలని మధిర నియోజకవర్గం ఇంచార్జ్ నల్లపు శేఖర్ పిలుపునిచ్చారు. మాలలు అన్ని వర్గాలను కలుపుకొని ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణకు చారిత్రాత్మక ఉద్యమాలు నిర్వహించారని మాదిగల యొక్క అభివృద్ధిని మాలలు అడ్డుకున్నారని ఆ వాస్తవ ప్రచారం సరైనది కాదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్ ఫలాలను రాజ్యాంగబద్ధంగా ప్రతిభ ఆధారంగానే మాలలు రిజర్వేషన్లు ఫలితాలు పొందుతున్నారని మాదిగ సోదరులు అర్థం చేసుకోవాలని అన్నారు. షెడ్యూల్డ్ కులాలకు 15% రిజర్వేషన్ను 20% పెంచేందుకు ప్రవేట్ రంగంలో రిజర్వేషన్ల కై ఐక్య ఉద్యమాలు నిర్వహించేందుకు కలిసి రావాలని పిలుపునిచ్చారు మధిర మండలం కృష్ణాపురం గ్రామంలో మాలల సింహగర్జన సభ జయప్రదానికై పర్యటించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగాల రవి మాల మహానాడు మధిర నియోజకవర్గ కన్వీనర్ నల్లపు శేఖర్, తెలంగాణ మాల యువజన విభాగం రాష్ట్ర నాయకులు పెరుమాళ్ళపల్లి శ్రీనివాస్ రావు, సహాయ కన్వీనర్లు బోల్లెద్దుల రాజేందర్ జూపూడి వెంకటేశ్వరరావు వేల్పుల శంకర్ మాచర్ల రమేష్ వేల్పుల చెంచయ్య రామాల విను బాబు నల్లపు చంద్రశేఖర్ బూరుగు సందీప్, మధు

# విద్యార్థులకు బ్యగులు విద్యా పరికరాలు వితరణ

కారేపల్లి, నవంబర్ 26, ప్రజా జ్యోతి:



సింగరేణి మండలం పోలంపల్లి కి చెందిన గుగులోతు మల్సూర్ సాల్ కి జ్ఞాపకార్థం గా తేజ నాయక్ కుమారుడు గూగులోతు సుక్కు దేవ్. పోలంపల్లి తండా పాఠశాల యందు మంగళవారం మొక్కలు నాటి. స్కూల్ పిల్లలకు నోట్ బుక్కులు పెన్నులు. పెన్సిళ్లు బ్యాగులువితరణగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల గ్రామ పెద్దలు సక్కు దేవ్ విధార గుణానిన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలోపోలంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు. వెంకటేశ్వరరావు. (చందు). రామలు (రొట్టె మాకురేవు ప్రధాన ఉపాధ్యాయుడు)బాలినేని వెంకట్ రెడ్డి,పోలంపల్లి మాజీ సర్పంచ్ గుగులోతుసక్రు. గ్రామ పెద్దలు బానోతు తులసి రామ్. ధరావతు భద్య. బోడ పాపాలాల్. బానోతు కిట్టు. జర్పల నారాయణ. గుగులోతు తేజ సింగ్. భూక్య చంద్రు. గుగులోతు రాము. హరిదాస్. జర్పుల వినోద్. బాణోతు వినాయక్. అశోక్. తదితరులు పాల్గొన్నారు

# భక్తాంజనేయ స్వామి పూజల్లో పాల్గొన్న మట్టా

సత్తుపల్లి నవంబర్26 ప్రజా జ్యోతి.





పట్టణంలోని 2వ వార్డ్ లో గల భక్తాంజనేయ స్వామి ఆలయంలో కార్తీకమాసం చివర మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు లో ఆయన పాల్గొన్నారు. హనుమాన్ చాలీసా,అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలరాణి,కంటే నాగలక్ష్మి, కమల్ పాషా, నరుకుల్ల రవి, మానుకోట ప్రసాద్,నాగళ్ళ రామారావు,కొల్లి నరసింహారావు,నాగళ్ళ ప్రసాద్,సహకార సొసైటీ చైర్మన్ చల్లగుండ్ల కృష్ణయ్య, పట్టణ కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయవద్దు.... అదనపు కలెక్టర్







**-తేమ శాతం ప్రకారం పత్తి పంటకు మద్దతు ధర చెల్లింపు**
**-జిల్లాలో పలు జిన్నింగ్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**
**-జిన్నింగ్ మిల్లులకు వచ్చే పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయకుండా నాణ్యమైన పత్తిని మద్దతు ధరపై కొనుగోలు చేయాలి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మంగళవారం అదనపు కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలోని జి.ఆర్.ఆర్. ఇండస్ట్రీ, తల్లంపాడు గ్రామంలోని శ్రీ బాలాజీ, పొన్నెకల్ గ్రామంలోని జి.ఆర్.ఆర్. జిన్నింగ్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ, ఎంత సమయం తీసుకుంటుంది, తేమ పరీక్ష లను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 3 వేల 648 మంది రైతుల నుంచి 8 వేల 487 మెట్రిక్ టన్నుల పత్తి మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. రైతులు జిన్నింగ్ మిల్ వద్ద ఎదురుచూసే అవకాశం రానివ్వకుండా ఉదయం పూట వచ్చిన నాణ్యమైన పత్తిని ఆ రోజే కొనుగోలు చేస్తున్నామని అన్నారు. పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పత్తి పంట 8 శాతం తేమ ఉంటే క్వింటాళ్ల 7521 రూపాయల మద్దతు ధర వస్తుందని, 8 నుంచి 12 శాతం వరకు పెరిగే ఒక్కో శాతానికి 75 రూపాయల చొప్పున క్వింటాళ్లకు మద్దతు ధర తగ్గించడం జరుగుతుందని, 12 కంటే ఎక్కువ తేమ శాతం ఉంటే కొనుగోలు చేయబోమని అదనపు కలెక్టర్ రైతులకు తెలిపారు. పత్తి రైతులందరూ తమ యొక్క పత్తి తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండే విధంగా చూసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, మంచి పత్తి చెడు పత్తి కల్వకుండా వేర్వేరుగా తీసుకొని రావాలని అదనపు కలెక్టర్ కోరారు. ఇప్పటివరకు కొనుగోలు పత్తి, ఎంతమంది రైతులు, సరాసరి తేమ, సరాసరి ధర చెల్లించింది పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, సిసిఐ ప్రతినిధి అవినాష్, మార్కెట్ కార్యదర్శులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, వీరాంజనేయులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆదర్శ్, హిమబిందు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని మర్యాద పూర్వకంగా కలిసిన బి ఆర్ నాయుడు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో తిరుమల తిరుపతి దేవస్థానం నూతన చైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి బిఆర్ నాయుడుని శాలువాతో సత్కరించారు.

# మోడల్ స్కూల్ నుపరిశీలించిన స్పెషల్ ఆఫీసర్.



కారేపల్లి, నవంబర్ 26, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల కేంద్రంలో గల తెలంగాణ స్కూలును సింగరేణి మండల ప్రత్యేక అధికారి జి. గంగాధర్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా మధ్యాహ్న భోజనాన్ని తనికి చేశారు. విద్యార్థి లతో కలిసి సహబంతి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం వంటలు చేసి స్వచ్ఛమైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజ వర్కర్లను ఆదేశించారు. అనంతరం స్కూలు విద్యా బోధనను తనిఖీ చేశారు. ప్రధానోపాధ్యాయుడికి ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దుగ్గిరాల జైరాజు, మోడల్ స్కూల్ హెడ్ మాస్టర్ ప్రేమ్ కుమార్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గణిత ప్రతిభా పాఠవ పరీక్షను విజయవంతం చేయండి

**-టెస్ట్ కన్వీనర్ పోలె సుధాకర్**

మధిర ఆర్ సి ప్రజా జ్యోతి



జిల్లా గణిత ఫోరం (టి ఎం ఎఫ్ ) ఆధ్వర్యంలో ప్రభుత్వ, గురుకుల పాఠశాలల విద్యార్థులకు నవంబర్ 29న జరగబోయే గణిత ప్రతిభాపాఠవ పరీక్షను విజయవంతం చేయాలని టాలెంట్ టెస్ట్ మధిర మండల కన్వీనర్ పోలె సుధాకర్ కోరారు.మధిర మండలంలోని అన్ని ప్రభుత్వ, గురుకుల పాఠశాలలకు చెందిన పదవ తరగతి విద్యార్థులలో మీడియంకు ముగ్గురు చొప్పున ఎంపిక చేసి 29.11.2024 శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు మధిర టీవీఎం ఉన్నత పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని ప్రధానోపాధ్యాయులకు విజ్ఞప్తి చేసారు . ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మధిర మండల టి ఎం ఎఫ్ కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ఘనంగా సురేందర్ మనియార్ జన్మదిన వేడుకలు





**కారేపల్లి నవంబర్ 26 ,ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల కేంద్రం కారేపల్లి గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ మనియార్ జన్మదిన వేడుకలు మంగళవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాదరావు, మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, స్వీట్స్ పంచారు. అనంతరం ఎమ్మెల్యే, దుర్గాప్రసాదరావు, పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఆటు పోట్లను, ఒడిదుడుకులను ఎదుర్కొని, ఎలాంటి ప్రలోభాలకు తలవగ్గకుండా, మొదటి నుండి కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని ఉన్నారన్నారు. పార్టీలో ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, సొసైటీ చైర్మన్ దగ్గర శ్రీనివాసరావు నాయకులు బానోతు దేవల నాయక్, బానోతు రామ్మూర్తి నాయక్, ఇమ్మడి తిరుపతిరావు, ఎస్సీ సెల్ నాయకులు మేదరి టోనీ, కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్, మల్లెల నాగేశ్వరరావు, ఎస్.కె సైదులు, ఇందిరా జ్యోతి, తాజుద్దీన్, షేక్ షఫీ,తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రిసెప్షన్ వేడుకకు హాజరై వధూవరులను దీవించిన బాలకృష్ణ..



**తల్లాడ, నవంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్):**

తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన సంఘసాని హరి మేనకోడలు అమృతతో నవీన్ రిసెప్షన్ వేడుక మంగళవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సంఘసాని హరి, సంఘసాని శ్రీను, బోనాశి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా తీయించింది







**-రైతులను అప్పుల పాలు చేసింది.**

**-ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు తగవు.**

**-వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్..**

**కారేపల్లి, నవంబర్ 26, ప్రజా జ్యోతి:**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కెసిఆర్ రాష్ట్రాన్ని దివాలా తీయించిండు, రైతులను అప్పులపాలు చేసిండు, గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసి ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసర రాద్ధాంతం చేస్తూ ఆరోపణలు చేయడం సరి కాదని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. మంగళవారం సింగరేణి మండల పరిధిలోని విశ్వనాథపల్లిలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సంబరాలలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన14 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, స్థానిక నాయకులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం 12 లక్షల రూపాయల నిధులతో అంగన్వాడీ బిల్డింగ్ కి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ 17,500 కోట్ల రూపాయలతో సోనియా గాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. మిగులు ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లపాటు పాలించిన కేసీఆర్ రాష్ట్రాన్ని 17,500 కోట్ల అప్పుల పాలు చేసిందన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంటే మాజీ మంత్రి కేటీఆర్ హరీష్ రావులు జీర్ణించుకోలేక అవాకులు చవాకులు పేలడం సరైనది కాదన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మద్దతు ధరతో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న ధాన్యం కింటాకి 500 రూపాయల బోనస్ను కూడా ఇస్తుందని పేర్కొన్నారు. కెసిఆర్ చేసిన అప్పులకు 6500 కోట్ల వడ్డీ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. సంవత్సర కాలంలోనే ప్రజలకు ఇచ్చిన హామీలు చాలావరకు ఉచిత బస్సు, విద్యుత్తు, రుణమాఫీ, ధాన్యానికి 500 రూపాయల బోనస్ హామీలను నెరవేర్చడం జరిగిందని మిగతా వాటిని కూడా కొద్ది రోజులలోనే అమలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివ్వాలనిపించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభా రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, సొసైటీ చైర్మన్ దుగ్గిన్ని శ్రీనివాసరావు, భానోతు దేవలనాయక్ ,బానోతు రామ్మూర్తి నాయక్, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగే శ్వరరావు, సురేంద్ర మనియార్ ,కురుసం సత్యనారాయణ,మేదరి టోని, ధరావత్ బద్రు నాయక్,కడియాల సుధాకర్, గుగులోతు భీముడు,బానోతు హీరాలాల్,ధారావత్ వినోద్, వస్రాం,రమేష్, గుగులతో శ్రీను నాయక్, హాళవత్ ఇందిరా జ్యోతి ,తోటకూరి రాంబాబు,సూరపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,పురం గోవర్ధన్, షేక్ సోంద్,షేక్ సైదులు,అజ్మీర హేమ్లా, పి ఆర్ డి ఈ కరుణాకర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి జి. గంగాధర్,ఎంపీడీవో జి. సురేందర్,ఎంపీ ఓ ఏం.రవీంద్ర ప్రసాద్,ఎంఈఓ డి జయ రాజు,విద్యుత్ శాఖ ఏఐ సురేందర్ రెడ్డి,ఆర్ ఐ జార్జ్ అంగన్వాడి సూపర్వైజర్ సిహెచ్ రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బల్లలను పాడుచేయటం దుర్మార్గుల చర్య... దొరికితే చట్టరీత్యా చర్యలు తప్పవు గ్రామస్తులు

**సత్తుపల్లి నవంబర్26 ప్రజా జ్యోతి.**




మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన), వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి కోట్ల రూపాయలతో గ్రామాన్ని అభివృద్ధి పథం లో నడిపిస్తుంటే, ఓర్వలేని వ్యక్తులు,దుర్మార్గ పనులకు పాల్పడుతున్నారు. ఆయన గంగారం చుట్టుపక్కల గ్రామాలు,చెరువులు దగ్గర సుమారు 350 బల్లలను ఏర్పాటు చేయగా సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రెండు బల్లలను పూర్తిగా ధ్వంసం చేశారు. గ్రామ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే ఈ బల్లలను పాడు చేయటం దుర్మార్గులు చర్య అని, వాళ్ల దొరికితే ఖచ్చితంగా చట్టరీత్యా తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటామని,అభివృద్ధికి సహకరించండి కాని పాడు చేయాలని చూడకండి అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి ఇలా రిపీట్ అయితే కచ్చితంగా పోలీస్ స్టేషన్ కి కంప్లైంట్ ఇస్తామని,చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని అన్నారు.

# దేశంలో మహిళలపై ఆగని హింస

-మెరుగు రమణ.



కారేపల్లి ,నవంబర్ 26 ,ప్రజా జ్యోతి:

దేశంలో మహిళ రక్షణకు పాలకులు ఎన్ని చట్టాలు చేస్తున్న వాటి అమలులో లోపాలతో హింస ఆగటం లేదని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ అన్నారు. మంగళవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సదస్సును ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో మెరుగు రమణ మాట్లాడుతూ మహిళలపై లైంగిక దాడులు, హత్యలు జరిగినప్పుడు మాత్రమే ప్రభుత్వాలు హడావిడి చేస్తున్నాయని తర్వాత మహిళ రక్షణ గాలికి వదిలేస్తున్నాయన్నారు. మహిళలకు రక్షణగా చట్టాలున్నా వాటి అమలులో జాప్యంతో హింస పెరగటానికి కారణమవుతుందన్నారు. సత్వర న్యాయంతో మానవ మృగాలలో భయం తో పాటు, బాధితులకు ఊరట కల్గుతుందన్నారు. మహిళలు ఇంకా రెండో తరగతి పౌరులుగానే పరిగణించబడుతున్నారని దీనికి మహిళలో ఐక్యత లోపమే కారణమన్నారు. జనాభాలో సగం భాగం మహిళలు ఉన్నా చట్టసభలలో సమ ప్రాధాన్యత లభించటం లేదన్నారు. మహిళ చైతన్యంతోనే సమాజంలో మార్పుకు నాంది పలుకుతుందని, ఆదిశగా విద్యావంతులైన మహిళలు, యువతులు ఆలోచించాలని కోరారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి, అధ్యాపకులు రాజ్యలక్ష్మి, కవిత, ఐద్వా నాయకురాళ్లు స్వరూప, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



సత్తుపల్లి నవంబర్26 ప్రజా జ్యోతి.

పట్టణంలోని గ్రంథాలయం దగ్గర అక్రమంగా 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం నిల్వ ఉంచగా,విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ ఐ తోట నాగరాజు మంగళవారం ఉదయం అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేశారు. ఎస్ ఐ తెలిపిన వివరాలు ప్రకారం రవాణాకు సిద్ధంగా జక్కంపూడి వెంకటేశ్వరరావు చికెన్ సెంటర్ పక్కన నిల్వ ఉంచాడు. ఈ విషయమై కేసు నమోదు చేసి చేస్తున్నారు. ఆయన వెంట కానిస్టేబుల్ సత్యనారాయణ, కరుణాకర్ ఉన్నారు.

# ఘనంగా యస్.బి.ఐ.టి. “ఎంబార్క్” ఫ్రెషర్స్ డే









మనిషి జీవితంలో విద్యార్థి దశ ప్రాముఖ్యమైనది గుండాల కృష్ణ

పాటలు, నృత్యాలు. సాంస్కృతిక కార్యక్రమాల మధ్య యస్.బి.ఐ.టి. నూతన విద్యార్థులను ఆహ్వానించింది.

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి


మంగళవారం ఎస్ బి టి ఐ కళాశాల ప్రాంగణంలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ సి.యస్.ఈ. సీనియర్ విద్యార్థులు “ఎంబార్క్” పేరుతో నిర్వహించిన వేడుకలు సందడిగా సాగాయి. విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మనిషి జీవితంలో విద్యార్థి దశ ప్రాముఖ్యమైనదని, ఎదుగుదలను మరియు పతనాన్ని విద్యార్థి జీవితం నిర్ణయిస్తుందని వారు తెలిపారు. కావున విద్యార్థులు క్రమశిక్షణతో ఒక ప్రణాళిక కలిగి ఉండాలని సూచించారు.అటానమస్ హెూదాతో తొలి సారిగా కళాశాలకు విచ్చేసిన విద్యార్థులకు తమ కళాశాల అన్ని విధాలా తోడుగా ఉంటుందని, ఆధునిక ల్యాబ్స్, లైబ్రరీ మరియు అనుభవం కలిగిన అద్యాపకులు అందుబాటులో ఉన్నారని, విద్యార్థిగా అడుగు పెట్టిన ప్రతి ఒక్కరికి ప్లేస్మెంట్ వచ్చేలా కృషి చేస్తామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. తల్లిదండ్రులు తమ పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రణాళికలు చేసామని, మొదటి సంవత్సరం నుండే కోడింగ్ మరియు ఆప్టిట్యూడ్ పై శిక్షణను అందిస్తునట్లు వారు తెలిపారు.ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్, ఐ.సి.టి. అకాడమీ, హానివెల్, మాంగోడీబీ మరియు ఐ.బి.యమ్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలతో అవగాహనా ఒప్పందాలతో విద్యార్థులకు శిక్షణను ఇప్పిస్తునట్లు కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. తమ కళాశాల కేవలం డిగ్రీల కోసం కాకుండా పూర్తి స్థాయి ఇంజనీర్ లను అందించటానికి అన్ని విధాలా కృషి చేస్తునట్లు తెలిపారు. ప్లేస్మెంట్లో సైతం హైదరాబాద్కు దీటుగా నిలిచామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, విభాగ అధిపతి డా? కె. స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పలకు మహా అన్నదానం

-అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది!
-డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్.
-చిలకల వెంకట నరసయ్య యాదవ్.సింహాద్రి యాదవ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి కామేపల్లి సూర్య మేజర్ న్యూస్






పండితాపురం గ్రామంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఇంటి వద్ద అయ్యప్ప స్వాములకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని కుల మతాలకతీతంగా అందరూ భగవంతుని ఆశీస్సులు పొందాలని. ప్రతి మనిషి జీవితంలో ఒక్కసారైనా అన్నదానం నిర్వహించాలని ఆయన కోరారు. అనంతరం మండల పరిధిలోని స్వాములకు అన్నదానంచేశారు. ఈ కార్యక్రమంలో స్వాములు జక్కంపూడి ఉపేంద్ర స్వామి. మెండ్రు పుల్లయ్య స్వామి. ధనియాకుల హనుమంతరావుస్వామి. తొండల ముత్తయ్యస్వామి.బొమ్మగాని నాగేంద్రబాబు స్వామి.మేకల మహేష్ బాబు స్వామి. బి నాగరాజు స్వామి. శేఖర్ స్వామి.తిరుమలరావు స్వామి. ఎల్లయ్య స్వామి. అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్. యువజన సంఘం నాయకులు చిత్తూరు సింహాద్రి యాదవ్.సత్తి వెంకన్న యాదవ్.బండారు ప్రభాకర్ యాదవ్. జిల్లా నాయకులు తోటకూర శివయ్య. గ్రామ పెద్దలు అంబడిపూడి వెంకటేశ్వర్లు. బానోతు నరసింహ నాయక్. ధరావతులాలు. శీలం పుల్లయ్య. జక్కంపూడి వెంకటేశ్వర్లు.మేకపోతుల మహేష్ గౌడ్.ఎస్.కె ఫతేమహ్మద్. అంబటిపూడి సత్యనారాయణ. చల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలకు మంట పెట్టొద్దు-ఏవో రూప

**-రైతు వేదికల్లో రైతులకు అవగాహన కల్పించిన ఏఈఓ లు**






**కల్లూరు నవంబర్ 26(ప్రజా జ్యోతి):** పంట అవశేషాలకు మంట పెట్టి కాల్చినట్లయితే భూసారం కోల్పోయి,కాలుష్యం ఏర్పడుతుందని ఏవో రూప మండల ప్రజలకు తెలియజేశారు. మంగళవారం పలు రైతు వేదికల్లో రైతులకు ఏఈఓ లతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో రెండు తెలుగు రాష్ట్రాలు ధాన్యం ఉత్పత్తిలో పేరుపొందాయని. వరి,పత్తి పండించిన అనంతరం రైతులు చేపడుతున్న కొన్ని పనులు వల్ల నేల సారం దెబ్బతినడమే కాకుండా వాతావరణ కాలుష్యం కూడా పెరుగుతుందన్నారు. గతంలో కూలీలు పుష్కలంగా లభించే అవకాశం ఉండటంతో వరి పంట కోత అనంతరం వరిగడ్డిని కోసి గడ్డి వాములుగా దాచుకొని పశువుల మేతకి వాడుకునేవారు. కూలీల కొరత వలన కంబైన్డ్ హార్వెస్టర్ వినియోగం పెరిగాక హార్వెస్టర్ వరిగడ్డని పూర్తిగా కోయకుండా కేవలం పైపైన కొంత వరకు మాత్రమే కోయడం వల గడ్డి కట్టలు కట్టెందుకు పనికి రావట్లేదని,వరిగడ్డి మొదలు అలాగే పొలంలో ఉండిపోవుతున్నాయి. తర్వాత పంట వేసుకునేందుకు వీలుగా పంట అవశేషాలను తగలబెట్టడం చేస్తున్నారు. దీనివలన పర్యావరణం పరంగా చాలా సమస్యలు వస్తున్నాయన్నారు. పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల ఉత్పత్తి అయ్యే వేడి భూమిలో దాదాపు ఒక సెంటీమీటర్ లోతు వరకు వ్యాపించడం వలన భూమి ఉష్ణోగ్రత 33.8 డిగ్రీల నుండి 42.2 డిగ్రీల వరకు పెరుగుతుంది. దీనివలన భూమి పై పోరలో ఉండే తేమ ఆవిరైపోవడమే కాకుండా ఉపయోగకరమైన బ్యాక్టీరియా,శిలీంద్రాలు నశించిపోయి భూసారం కోల్పోతుందని,భూమి యొక్క సేంద్రియ నాణ్యత కూడా దెబ్బతింటుంది. ఒక టన్ను పంట అవశేషాలను తగలబెట్టడం వలన పోషకాలు భూమిని కోల్పోతుంది.

| పోషకాలు | గ్రాములు కిలో |
| --- | --- |
| నత్రజని. | 5.5 |
| బాస్వరం. | 2.3 |
| పొటాషియం. | 25.0 |
| గంధకం. | 1.0 |

పై పోషకాలతో పాటు సేంద్రీయ కార్బన్ శాతం కూడా చాలా వరకు నష్టపోతాం. పంట అవశేషాలకు నిప్పు పెట్టటం వల్ల గాలి నాణ్యత కూడా తగ్గి మనుషుల్లో కంటి సమస్యలు,గొంతు,ముక్కు సమస్యలకు కారణంమవుతుందని పలు రైతు వేదికల్లో ఏఈఓ ల ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఏఈవోలు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజ్మమిల్ ఖాన్**
**తల్లిదండ్రుల ప్రోత్సహంతో చదువులో రాణించాను**
**పది మందికి మంచి చేయాలనే నా భార్య స్ఫూర్తితో ఐఎఎస్ సాధించాను**
**పోటీ ప్రపంచంలో ఎవరి తక్కువ కాకుండా విద్యార్థిని, విద్యార్థులు చదువులో ఉన్నతంగా ఎదగాలి**
**విద్యార్థినులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజ్మమిల్ ఖాన్ అన్నారు. మంగళవారం ఖమ్మం శ్రీ టౌన్ గాంధీ చౌక్ లోని ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజ్ నందు రోటరీక్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొని విద్యార్థినులకు ఏక రూప దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,జీవితం చాలా చిన్నదని, సమయం త్వరగా గడిచిపోతుందని అన్నారు. మన లక్ష్య సాధనలో అనేక ఇబ్బందులు, కష్టాలు వస్తాయని వాటిని తట్టుకుని మళ్ళీ నిలబడితే విజయం వరిస్తుందని అన్నారు. తన భార్య కేరళ రాష్ట్రంలో చిన్న ప్రాంతం నుంచి వచ్చి ముందు అధ్యాపకులుగా పని చేసి ప్రస్తుతం ఇండియన్ ఫారిన్ సర్వీస్ గా పని చేస్తున్నారని, పది మందికి మంచి చేయాలనే ఆలోచనకు తన భార్య నుంచి తనకు స్ఫూర్తి లభిస్తుందని అన్నారు. సులభమైన జీవితం ఎవరికి ఉండదని, తేలికగా లభిస్తే దాని విలువ మనకు తెలియదని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక స్ఫూర్తి నిర్దేశించుకోవాలని, సమాజంలో మనకు అనేక మంది స్ఫూర్తి ఇచ్చేవారు ఉన్నారని అన్నారు. తాను చదువు కోకపోయినా బిడ్డలు చదువుకోవాలని కష్టపడి చదువిస్తున్న తల్లిదండ్రులు మనకు స్ఫూర్తిగా ఉంటారని అన్నారు. చిన్నతనంలో తాను సాధారణ విద్యార్థి మాత్రమేనని, 10వ తరగతి నుంచి తండ్రి తీసుకున్న శ్రద్ధ కారణంగా బాగా చదివానని అన్నారు. డిగ్రీ తర్వాత జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని సివిల్స్ పాస్ అయ్యానని అన్నారు. మనకు ఉన్న సామర్థ్యంతో పాటు సరైన సమయంలో కష్టపడి పని చేయడం చాలా అవసరమని అన్నారు. విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత సమాజంలోని నలుగురిని ఆదుకొని వారు కూడా ఉన్నతస్థాయికి చేరుకునేలా కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మల్లాది వాసుదేవారావు, మేళ్లచెరువు వెంకటేశ్వరరావు,కె.పాపారావు, సాంబశివరావు, రవీంద్రనాథ్, హరి శ్రీనివాస్, సుధాకర్ రావు, ఇంటర్మీడియేట్ జిల్లా విద్యాధికారి రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ ఆత్మ రాజ్యాంగం

**-ప్రపంచ దేశాలకే ఆదర్శం మన రాజ్యాంగం**
**-రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎస్ శ్రీనివాసరావు**



**తిరుమలాయపాలెం, నవంబర్ 26, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యం లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. నవంబర్ 26 భారత రాజ్యాంగం పుట్టినరోజు సందర్భంగా భారతదేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచ దేశాలలో ప్రపంచ దేశాలలో ఘన కీర్తికి కారణమైన మన రాజ్యాంగం, ఘనచరిత్రకు కారకుడైన డాక్టర్ బాబాసాహెబ్ భీంరావ్ అంబేద్కర్ కి, నాటి రాజ్యంగ కమిటీకి మనం అందరం ఎంతో రుణపడి ఉన్నామని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆయన రాజ్యంగ నిర్మత డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి భారత రాజ్యాంగ గొప్పతనం గురించి వివరించారు. 75 సంవత్సరాల భారత రాజ్యాంగ ప్రస్థానంలో, మన రాజ్యాంగం ప్రపంచ దేశాలకే ఆదర్శం అయిందని కళాశాల ప్రిన్సిపల్ ఎస్ శ్రీనివాసరావు కొనియాడారు. ఇది రాజనీతి గ్రంథం ఒకటే కాదు, ఎన్నో మహా గ్రంథాలను కంటే ఆదర్శనీయమైన మానవ జీవితాన్ని సుఖసంతోషాలతో నడిపించే మహాప్రస్థానంవంటిదని పెర్కొన్నారు. భారత రాజ్యాంగం దేశానికి ఆత్మలాంటిదని ఇప్పటికీ రాజ్యాంగ ఫలాలు అందని వారు ఎంతో మంది ఉన్నారని అన్నారు. రాజ్యాంగం ఏర్పడక ముందు ఈ దేశం రాజ్యాలు గా ఉందని ఎవరి మతానికి అనుగుణంగా వారు పాలన చేసారని మను ధర్మం ఆదారంగా ప్రజలను పాలించారని గుర్తు చేసారు. నాటి సమాజంలో ప్రజలను ఎక్కువ, తక్కువ, అంటరానివారిగా, మహిళలను తక్కువగా చూసారని, వారిని విద్యకు దూరం చేసిన అమానుష కాలం నుంచి దేశానికి స్వాతంత్రం వచ్చి రాజ్యాంగం అవరసం పడిందన్నారు. ఈ దేశానికి స్వతంత్రం రావడంతో సరిపోలేదని పేదరికం నుంచి దేశాన్ని బయట పడేసేందుకు ఎన్నో సంక్షేమ పథకాలను మహిళలకు విద్యా అన్ని రంగాల్లో రిజర్వేషన్లు వంటి వాటితో పేదల బతుకులలో మార్పు పేద, ధనిక, కులం, మతం తేడా లేకుండా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి ప్రజలను దేవుళ్ళను చేసిన ఘనత అంబెద్కర్ది అన్నారు. 65 శాతం పైగా దేశం వ్యవసాయ దేశమని నాటి తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గుర్తించి పంచవర్ష ప్రణాళికలు, కో ఆపరేటివ్ వ్యవస్థ ఏర్పాటు చేసారని పెర్కొన్నారు. రైతును రాజును చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండి రాజ్యాంగం ద్వారా ఎన్నో రక్షణలు కల్పించి ఆదుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా అంబెద్కర్ దార్శనికత ముందుచూపు వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకోగలిగామని అందుకు తెలంగాణ ప్రజలు కూడా అంబెద్కర్ కు రుణపడి ఉన్నామని ఆయన ఆశయాలను ముందుకు తీసుకపోవడమంటే అంటరాని తనం, కుల వివక్షత, ఎక్కువ, తక్కువ లు లేని సమసమాజం ఏర్పాటని, అది రాజ్యాంగం సరిగ్గా అమలు చేయడం ద్వారానే సాధ్యమన్నారు. అందుకు అందరు రాజ్యాంగంలో ఏమున్నదో తెలుసుకోని తమ హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వెంకటేశ్వర్లరావు, చంద్రమౌళి, నరసింహారావు, ఉపేంద్ర, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని రాజ్యాంగానికి కట్టుబడిఉంటామని,రాజ్యాంగాన్ని గౌరవిస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1న చలో హైదరాబాద్ మాలల సింహగర్జన సభను జయప్రదం చేయాలి

**- మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్... జమ్మి జయపాల్**



**తిరుమలాయపాలెం, నవంబర్ 26, ప్రజా జ్యోతి :**

డిసెంబర్ 1న హైదరాబాదులో జరుగు మాలల సింహగర్జన సభను జయప్రదం చేయాలని మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ జిల్లా నాయకులు జమ్మి జయపాల్ పిలుపునిచ్చారు మంగళవారం మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మాలలు అన్ని వర్గాలను కలుపుకొని ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణకు చారిత్రాత్మక ఉద్యమాలు నిర్వహించారని మాదిగల యొక్క అభివృద్ధిని మాలలు అడ్డుకున్నారని అవాస్తవ ప్రచారం సరైనది కాదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్ ఫలాలను రాజ్యాంగబద్ధంగా ప్రతిభ ఆధారంగానే మాలలు రిజర్వేషన్లు ఫలితాలు పొందుతున్నారని మాదిగ సోదరులు అర్థం చేసుకోవాలని కొప్పుల అశోక్ అన్నారు షెడ్యూల్డ్ కులాలకు 15% రిజర్వేషన్ను 20% పెంచేందుకు ప్రవేట్ రంగంలో రిజర్వేషన్ల కై ఐక్య ఉద్యమాలు నిర్వహించేందుకు కలిసి రావాలని పిలుపునిచ్చారు. తిరుమలాయపాలెం మండలంలో మాలల సింహగర్జన సభ జయప్రదానికై పలు గ్రామాలలో పర్యటించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు జమ్మి జయపాల్, మండల నాయకులు పదముత్తం కనకరాజు, దోమల రమేష్, జాగటి ప్రసాద్, ఉండేటి ధర్మరాజు, గుమ్మడి బాబురావు, నూక తొట్టి సాల్మన్, తూమాటి దేవయ్య, కొప్పుల దిలీప్, రెంటాల ఉపేందర్, ఉండేటి వెంకట్రావు, ఉండేటి ప్రకాష్, ఉబ్బని వెంకన్న, పదముుత్తం కిరణ్ కుమార్, కోట భాగ్యమ్మ దాస్, ఉండేటి ఆనందరావు, తూమాటి అజరయ్య, కొప్పుల శ్రీను, తూమాటి దావీదు, పూజ వెంకటరత్నం, తోట మల్ల వెంకటేశ్వర్లు, పెరుమళ్ళపల్లి సామ్రాజ్యం, కొప్పుల లలితమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సుమారు 7 క్వింటల రేషన్ బియ్యం నీటి పాలు.



**మధిర ఆర్సీ ప్రజా జ్యోతి**

ఎర్రూపాలెంమండలం మినవోలు కట్టలేరు బ్రిడ్జి పై పడి ఉన్న రేషన్ బియ్యాన్ని గమనించగా బ్రిడ్జి కింద ఉన్న ఏటి లో సుమారు 7 కింటల అక్రమ రేషన్ బియ్యం వృధాగా నీటి పాలు చేసిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు,వాహనదారులు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ నుంచి ఆంధ్ర ప్రాంతానికి ప్రతిరోజు ఆటోలపై, టీవీఎస్ వెహికల్స్ పైన అక్రమ రేషన్ బియ్యం డైలి తరలిస్తూ ఉంటారని ఇటువంటి వారిపై పలుమార్లు రెవెన్యూ అధికారులకు,పోలీసు సిబ్బందికి తెలిపిన చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అదే విధంగా మంగళవారం కోట బియ్యం తరలిస్తున్న వాహనదారుడు పోలీసు వాహనాలు చెకింగ్ చేస్తున్నారని అనుమానంతో రేషన్ బియ్యాన్ని మినవోలు కట్టలేరు లో పడేసి పారిపోయి ఉంటాడని స్థానికులు తెలియజేశారు. ఇప్పటికైనా రెవెన్యూ సిబ్బంది పోలీస్ శాఖ నిఘా ఏర్పాటు చేసి ప్రతిరోజు అర్ధరాత్రి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలులో ఐకెపి ఇష్టారాజ్యం

**-గన్ని సంచులను సైతం మాయం చేస్తున్న ఐకెపి సిబ్బంది.**

**-ప్రభుత్వం నుంచి డబ్బులు రావు,రైతులను మభ్యపెడుతున్న దళారులు.**

**-దళారులు,ఐకెపి సిబ్బంది కుమ్మక్కు... బస్తాకు రు.1230 మిగులు.**

**-ధాన్యం స్కాం ను బయటకు తీసిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు.**

**సత్తుపల్లి నవంబర్26 ప్రజా జ్యోతి.**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతులను అభివృద్ధి చేసేందుకు ఐకెపి, సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించి,ధాన్యం కొనుగోలు చేపిస్తూ సన్నధాన్యానికి బోనస్ గా రూ 500 రూపాయలను రైతుకు అందజేస్తూ,రైతు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ఉంటే,వేంసూర్ మండలంలో మాత్రం ఐకెపి సిబ్బంది ఇష్టారాజ్యంగా ధాన్యం కొనుగోలు చేసి,రైతు నెత్తిన టోపీ పెట్టి,దళారులు, ఐకెపి సిబ్బంది ఒకటై ఒక్కో బస్తాకు 1230 రూపాయలు మిగులుగా ఉండేటట్లు చూసుకొని రైతును నట్టేట ముంచిన సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తెలిపిన వివరాల ప్రకారం వేంసూర్ మండలంలో దళారులు రైతులు దగ్గరకు వచ్చి ప్రభుత్వం దగ్గర ఖజానా లేదు,మీరు ప్రభుత్వానికి అమ్మితే డబ్బులు రావు మాకు అమ్మండి బస్తాకు 1600 రూపాయలు ఇస్తాము అని, వాళ్ళని మాయ మాటలు లో దించి,ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. అయితే దీనిలో ఉన్న ట్విస్ట్ ఏమిటంటే దళారి నేరుగా ఐకెపి సిబ్బందితో కుమ్మక్కై,అదే ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్ముతూ ఒక్కో బస్తాకు రు ..1230 రూపాయలు మిగిలేటట్లు ఐకెపి సిబ్బంది దళారులు ఒకటై సుమారు 100 కు పైగా ధాన్యం లోడ్ లు పంపినట్లు సమాచారం. దిద్దిపూడి భరిణపాడు వెంకటాపురం వంటి గ్రామాలు ఆంధ్ర సరిహద్దు ప్రాంతం కావడంతో ఇష్టాను రాజ్యాంగం ప్రభుత్వాధికారులు వారికి తోచినట్లుగా ధాన్యం కొనుగోలు సాగిస్తున్నారు. సోమవారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు లారీని ఆపి ఎక్కడికి వెళుతుంది,మీకు ఈ బస్తాలు ఎవరిచ్చారు అని వివరాలు అడగగా ఐకెపి సిబ్బంది చెప్పిన సమాధానం పొంతన లేకుండా పోయింది. లారీని,లారీ డాక్యుమెంట్స్ మొత్తం స్వాధీనం చేసుకుని ఐకెపి ఎపిఎం బొమ్మ శ్రీనివాసరావుకు అందజేయగా ఎవరికి సమాచారం ఇవ్వకుండానే లారీని పంపించాడు. లారీ నెంబర్ %రూా 16ఎ% 8638 అను లారీపై భీమవరం కు లారీ లోడ్ పర్మిషన్ ఉండగా, ప్రభుత్వ గన్ని సంచులతో భరణి పాడు నుంచి లోడు చేసుకుని వెళ్లే లారీ ను చైర్మన్ ఆపినారు. పరిశీలించగా అసలు విషయం బయటకు వచ్చింది. ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ రావు ప్రభుత్వం నుంచి ఎన్ని గన్ని బ్యాగులు వచ్చాయి,ఎంత మందికి ఇచ్చారు వివరణ కోరగా ఇప్పటివరకు ఎటువంటి సమాధానం ఇవ్వకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం గా ఉంది. రైతులు బాగుపడాలని ప్రభుత్వం చేస్తుంటే,ప్రభుత్వాధికారులు బాగుపడాలని దళారులతో కొమ్మక్కై రైతును నాశనం చేయటానికి చూస్తున్నారని, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రభుత్వ అధికారులకు,మంత్రి తుమ్మలకు సమాచారం అందించారు. దళారి చీపు రాధాకృష్ణ బస్తాకు 1.33కేజీ తరుగు తీస్తున్నారని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు దళారులను నమ్మకండి, ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది,ధాన్యం కొనుగోలు చేసిన వారం రోజుల్లోనే మీ బ్యాంక్ అకౌంట్లో నగదు జమవుతుంది.సీఎం రేవంత్ రెడ్డి రైతుల కోసం ఎంతో పాటు పడుతున్నాడు, ఇలాంటి పథకాలు సద్వినియోగం చేసుకొని మీరు అభివృద్ధి చెందాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తెలిపారు. ఈలాంటి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని చైర్మన్ కోరారు.

# ఆదానీ కోసమే పనిచేస్తున్న మోడీ

**-మోడీ ఆదానీల మధ్య స్నేహ సంబంధాలు,**

**-ఆదానీ ముడుపుల వ్యవహారంపై మోడీ దిష్టిబొమ్మ దగ్ధం,**

**-సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా,**

**ప్రజా జ్యోతి ఆర్సీ మధిర**




దేశ ప్రధాని నరేంద్ర మోడీకి పారిశ్రామికవేత్త గౌతమ్ ఆదానీల మధ్య కొనసాగుతున్న స్నేహ సంబంధాలు భారతదేశ చరిత్రలో ప్రధానికి పారిశ్రామివేతకు గల సంబంధాలు ఇంతలా పెను వేసుకోవడం ఎన్నడు జరగలేదని ఆదానికి ఆస్తులు కట్టబెట్టడం కోసమే మోడీ పనిచేస్తున్నారని అని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య విమర్శించారు. మండల కేంద్రంలో గల ఎర్రుపాలెం రింగ్ సెంటర్ నందు ధర్నా నిర్వహించి అనంతరం ఆదానీ ముడుపుల వ్యవహారంపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వీరయ్య మాట్లాడుతూ ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకొని దాడులు నిర్వహించే ఈడి సిబిఐ లు ఆదానిపై వచ్చిన ఆరోపణలను పట్టించుకోకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.ఆదాని గ్రూపు సంస్థలు అనైతిక పద్ధతులకు పాల్పడుతుందని అమెరికా కోర్టు అభిశంచిందని అన్నారు. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుండే ఆదానితో స్నేహ సంబంధాలు ఉన్నాయని ఆనాడు ఆదానికి పెద్దగా ఆస్తులు ఏమీ లేవని ఈనాడు భారతదేశ సంపన్నులలో ఒకడిగా నిలిచారని విమర్శించారు.ముడుపుల వ్యవహారంపై పార్లమెంట్ లో చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయని గుర్తు చేశారు. ఆదా నీ ముడుపుల వ్యవహారంపై దేశంలో రచ్చ జరుగుతున్న మోడీ నోరు విప్పక పోవటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గామాసు జోగయ్య,సగుర్తి సంజీవరావు,షేక్ లాల,బేతి శ్రీనివాసరావు,నాగులవంచ వెంకట్రామయ్య,షేక్ నాగుల్ మీరా, దుదిగం బసవయ్య, షేక్ కరీం,సుబ్బారెడ్డి,సుభాని నక్కా పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

# మమతలో అరుదైన శస్త్ర చికిత్స తక్కువ ఖర్చుతో ఆధునీక వైద్యం









**-మమత వైద్య సంస్థల సెక్రటరీ జయశ్రీ, న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మమత ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్సలతో పాటు, తక్కువ ఖర్చుతో అధునీక వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నట్లు మమత వైద్య విద్యా సంస్థల సెక్రటరీ పువ్వాడ జయశ్రీ తెలిపారు. మంగళవారం మమత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ 26 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన మమత ఆసుపత్రిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఒడిశా రాష్ట్రం నుంచి ఎంతో మంది రోగులు వైద్యం కోసం మమత ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు. ఎన్నో క్లిష్టతరమైన రోగాలకు కూడా మమత ఆసుపత్రిలో చికిత్సలు అందించినట్లు తెలిపారు. ఇతర ప్రాంతాలలో వైద్య సేవలు పొంది చివరి దశలో మమత ఆసుపత్రిలో చేరిన వారికి కూడా వైద్య సేవలను అందించి జబ్బును నయం చేసి క్షేమంగా ఇంటికి పంపించిన ఘనత మమత ఆసుపత్రిది అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునీక సౌకర్యాలతో అన్ని విభాగాలలో వైద్య సేవలు, శస్త్ర చికిత్సలను తక్కువ ఖర్చుతో అందిస్తున్నట్లు తెలిపాడు. ఆరోగ్యశ్రీలో శస్త్ర చికిత్సలను పేదలకు ఉచితంగా అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మమత ఫౌండర్ చైర్మన్ పువ్వాడ నాగేశ్వరరావు, చైర్మన్ పువ్వాడ అజయ్ కుమార్ సారధ్యంలో మనుత ఆసుపత్రికి అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన సేవలను అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మమతలో అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

**న్యూరో విభాగంలో అరుదైన శస్త్ర చికిత్స: డాక్టర్ జగదీష**

జి, వెంకయ్య అనే వ్యక్తి గత కొద్ది సంవత్సరాలుగా తలనొప్పి, కళ్లు తిరగడు, నడుస్తూ తుళ్లిపడటం, ఏ పని చేయకపోవడు, అప్పుడప్పుడు వాంతులు అవ్వదు, కందూల బలహీనత, కంటి చూపు తగ్గదు వంటి సమస్యలతో బాధపడుతూ నవంబర్ ఒకటిన మమత ఆసుపత్రికి వచ్చాడని ఆయన తెలిపారు. వెంకయ్యకు ఎంఆర, సిటీ స్కాన్ ఇతర పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అతని బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆ ట్యూమర్ కూడా మెదడు నుంచి వెన్నుపూసకు వచ్చే భాగంలో చిన్న మెదడు మేధోకాలదు మధ్యలో ఆ ట్యూమర్ ఏర్పడిందని డాక్టర్ జగదీష్ తెలిపారు. ఈ నెల 15న అతనికి శస్త్ర చికిత్స నిర్వహించామని ఈ శస్త్రచికిత్స కూడా ఎంతో భష్టతరమైందని తెలిపారు. తల వెనక బాగం కండరాల మధ్య నుంచి ఈ శస్త్ర చికిత్స చేయాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. ఒక్కోసారి ప్రాణాలు కూడా పోయే పరిస్థితి వస్తుందని తెలిపారు. అటువంటి శస్త్ర చికిత్సను మమతలో విజయవంతంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం రోగి వెంకయ్య పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడని. డిశ్చార్జి చేయనున్నట్లు ఆయన తెలిపారు. న్యూరో విభాగంలో అన్ని రకాల వైద్య సేవలు, శస్త్ర చికిత్సలు మమత ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నట్లు వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మమత ఆసుపత్రి యజమాన్యం సహకారంతో అత్యాధునిక వైద్య సేవలు మమతలో అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. అసుపత్రి సూపరింటెండెంట్నస్వామి మాట్లాడుతూ మమత ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. మారుతున్న అనుగుణంగా అధునీక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. సాధారణ శస్త్ర చికిత్సలతో పాటు ల్యాప్రోస్కోపిక్, లేజర్ శస్త్ర చికిత్సలు కూడా మమతలో అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, వైద్య బృందం తదితరులు.

# గిరిజనులపై రేవంత్ సర్కార్ కక్షాసాదింపు

-గిరిజన సంఘాల నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

-సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ నెహ్రూ నాయక్



తిరుమలాయపాలెం, నవంబర్ 26, ప్రజా జ్యోతి :

లగజర్ల గిరిజనులపై దాడిని ఖండిస్తూ గిరిజన సంఘాల ఐక్యవేదిక నవంబర్ 26న చలో లగచర్ల కార్యక్రమాన్ని పిలుపునిస్తే.... సేవలాల్ సేన తెలంగాణ రాష్ట్ర శాఖ తరపున కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బయలుదేరిన నాయకులను అర్ధరాత్రి అక్రమ అరెస్టులు చేయడం దారుణం అని, అరెస్టు చేసిన సేవాలాల్ సేన, రాష్ట్ర, జిల్లా నాయకులను వెంటనే విడుదల చేయాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ నెహ్రూ నాయక్ డిమాండ్ చేశారు. రాజ్యాంగ దినోత్సవం రోజున తమ హక్కులకై పోరాడుతున్న గిరిజనులపై చిన్న, పెద్ద, మహిళలు అని తేడా లేకుండావారిపై దాడి చేయడం, కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. లగచర్ల బాధితులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భూమి కోల్పోయిన గిరిజన రైతులకు నష్టపరిహారం కింద భూమి ఇవ్వాలని ప్రతి గిరిజన కుటుంబానికి గవర్నమెంట్ జాబ్ ఇవ్వాలని, మార్కెట్ ధర ప్రకారంగా భూమి ఎకరా భూమికి కోటి రూపాయలు చెల్లించాలని లగచర్ల బాధితులు పై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని గిరిజన తండాల అభివృద్ధికై ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని ఎస్సీ, ఎస్టీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, గిరిజనులందరూ కూడా ఐక్యంగా ఉండి గిరిజన వ్యతిరేక ప్రభుత్వంపై పోరాటం చేయాలని ఈ సందర్భంగా సేవలాల్ సేన పిలుపునిస్తుందని నెహ్రూ నాయక్ అన్నారు.

# ఖమ్మం, కూసుమంచి క్యాంప్ కార్యాలయాల్లో పొంగులేటి ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి, ఖమ్మం క్యాంప్ కార్యాలయాల్లో జరిగిన వేడుకల్లో క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం , పాలేరు నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి పునాది మన రాజ్యాంగం... డాక్టర్ మట్టా

సత్తుపల్లి నవంబర్26 ప్రజా జ్యోతి.



ప్రజాస్వామ్యానికి పునాది మన రాజ్యాంగం అని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ రాజ్యాగాన్ని ఏర్పాటు చేయకపోతే ఈనాడు మనకు ఇన్ని అవకాశాలు వచ్చేవి కావు అని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి బలమైన పునాదిగా నిలిచిందని, సమానత్వం,స్వేచ్ఛ, న్యాయం,సామరస్యానికి మార్గదర్శకంగా రాజ్యాంగాన్ని రచించారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు,కమల్ పాషా, కొప్పుల నరేందర్ రెడ్డి, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, గణేష్, మట్ట యువసేన సభ్యులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం సాధించిన విజయాలను ఆవిష్కరించిన కళాకారులు

-అద్భుతంగా సాగిన నృత్య రూపక కళా ప్రదర్శన

-ప్రదర్శించిన కళా బృందానికి ప్రత్యేక అభినందనలు

-భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రజా పాలన విజయవత్సవాల కార్యక్రమం నిర్వహణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమానికి పాటు పడుతూ సమర్ధవంతంగా అమలు చేస్తున్న పథకాలను తమ కళారూపాల ద్వారా అద్భుతంగా వివరిస్తూ ఆలేఖ్య పుంజాలా బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారని తెలంగాణ నృత్య నాటక అకాడమీ కార్యదర్శి మనోహర్ అన్నారు. మంగళవారం స్థానిక భక్త రామదాసు కళా క్షేత్రంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నృత్య నాటక అకాడమీ కార్యదర్శి మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అకాడమీ కార్యదర్శి మాట్లాడుతూ, ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగిన కళాయాత్ర ప్రదర్శనలో సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయడం జరిగిందని తెలియజేస్తూ, సంస్కృతి సాంప్రదాయాలను చాటుతూ ప్రభుత్వ సంక్షేమ పాలనను ఆవిష్కరింప జేశారన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొ. ఆలేఖ్య పుంజాలా బృందం ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ అద్భుతంగా నృత్య రూపక కళా ప్రదర్శన చేశారని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.











# నిర్దిష్ట సమయంలో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి సీఎం రేవంత్ రెడ్డి

-సన్నాలకు బోనస్ అందిస్తున్నందున దొడ్డు ధాన్యం అందులో కల్వకుండా జాగ్రత్తలు పాటించాలి

-సకాలంలో బియ్యం సరఫరా చేయని మిల్లర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి

-ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల వ్యవధిలో రైతులకు చెల్లింపులు

-ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి





ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ సంబంధించి నిర్దిష్ట సమయంలో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

మంగళవారం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కు సంబంధించి ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆన్లైన్ ద్వారా రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ (సీతక్క), తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, కోమటిరెడ్డి వెంకట రెడ్డి తదితరులు పాల్గొని సూచనలు చేశారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు సంబంధించిన అంశాలను వివరిస్తూ ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ధాన్యం కొనుగోలులో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలు, సన్న రకం దాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ తదితర అంశాలను వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలిమాట్లాడుతూ, రైతులు గతంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అకాల వర్షాలు కురిస్తే రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని, నిర్దిష్ట సమయంలో ధాన్యం సేకరణ పూర్తి కావాలని, సేకరించిన వాటికి చెల్లింపులు పూర్తి చేయాలని తెలిపారు.

గతంలో లేని విధంగా విధంగా ఈసారి సన్నాలకు బోనస్ చెల్లిస్తున్నామని, దొడ్డు బియ్యం వచ్చి సన్నాలలో కలిస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, మిల్లులకు పంపే సమయంలో ఏ రకం బియ్యం పంపిస్తున్నమో క్లారిటీ ఉండాలని, జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా దృష్టి పెట్టి అధికారులకు ఇన్చార్జి లుగా బాధ్యతలు అప్పగించి సజావుగా ధాన్యం కొనుగోలు జరపాలని సూచించారు. ధాన్యం సరైన సమయంలో ఇవ్వని మిలర్ల పై అవసరమైతే సివిల్ సప్లై యాక్ట్, ఎసెన్షియల్ కమోడిటీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యంలో తాలు, తేమ పేరుతో కోత విధించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. దొడ్డు రకం బియ్యాన్ని సన్న రకంగా తారుమారు చేసే వారిపై, గతంలో తీసుకున్న ధాన్యం మిల్లింగ్ చేసి ఇవ్వకుండా, బ్యాంక్ గ్యారంటీ లు ఇవ్వని మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని, వారి పై స్పష్టత తో ముందుకెళ్లాలని కలెక్టర్ లకు సూచించారు. నవంబర్ 30వ తారీఖున మహబూబ్ నగర్ జిల్లాలో రైతు పండుగ చేసుకుంటున్నామని, ఈలోగా గరిష్టంగా ధాన్యాన్ని సేకరించి, బోనస్, చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. గన్ని బ్యాగుల సమస్య రాకుండా జాగ్రత్త పడాలని, ఇంచార్జి జిల్లా మంత్రులు తమకు కేటాయించిన ఉమ్మడి జిల్లాలో ధాన్యం సేకరణలో వచ్చే సమస్యలను ఉమ్మడి జిల్లాల ప్రత్యేక అధికారులు, కలెక్టర్ లతో సమన్వయం చేసుకొని ప్రతిరోజూ ఎప్పటి కప్పుడు రిపోర్ట్ లు తెప్పించుకొని పరిష్కరించాలని సూచించారు. సంక్షేమ హాస్టల్ లకు, రెసిడెన్షియల్ పాఠశాలలు, చౌక ధరల దుకాణాలకు సన్న రకం బియ్యం అందిస్తామని చెప్పడం జరిగిందని, అందుకు గాను 36 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం అవసరం ఉంటుందని, అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-డిసెంబర్ 5న శంకుస్థాపనకు అన్ని ఏర్పాట్లు

రఘునాధపాలెం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



డిసెంబర్ 5న నిర్వహించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం రఘునాధపాలెం వద్ద నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ ప్రదేశంను పరిశీలించారు. ప్రభుత్వ వైద్య కళాశాల శంకుస్థాపనకు రాష్ట్ర మంత్రులు విచ్చేయనున్నారని, అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో మెడికల్ విద్యార్థుల అవసరాల దృష్టా నూతన వైద్య కళాశాల భవన నిర్మాణం కోసం రఘునాధపాలెం వద్ద భవన నిర్మాణ పనులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, మంత్రులతో శంకుస్థాపనకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన ఉంటే దానికి తగ్గ ఏర్పాట్లను కూడా సిద్దం చేస్తామని తెలిపారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, సభా స్థలం, సౌండ్ సిస్టం, ప్రజలకు సరిపడా కుర్చీలు, టెంట్, సభా వేదిక ప్రత్యేకంగా పరిశీలించి ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రాజేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, అధికారులు, తదితరులు ఉన్నారు.